

అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-టెక్కలి: ఆర్టీసీలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్యదర్శి పి. రాజా డిమాండ్ చేశారు. మండలంలోని స్థానిక ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగు లుతో సోమవారం ఆర్టీసీ గ్యారేజ్ ఎ దుట ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యదర్శి రాజా మాట్లాడుతూ ఆర్టీసీలో ఔట్సోర్సింగ్ ఏజెన్సీల పేరుతో కాంట్రాక్టర్ల దోపిడీ అరికట్టాలని, ఆర్టీసీ యాజమాన్యమే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల 10వ తేదీలోగా జీతాల చెల్లించాలని, ఆర్టీసీలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆప్కాస్ లోకి చేర్చాలని కోరుతూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి కృష్ణ, బంకు శ్రీను, శంకర్,పి. కృష్ణ, రాజేష్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర-కవిటి: మండలంలో గల బి. గొనపపుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంత ర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా విద్యపై విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వం, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. సోమవారం పాఠశాల వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో బహుమతులు అందజేసినట్లు హెచ్ఎం వీర భద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యం కలుగుతుందని అన్నా రు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు బల్లెడ బాబురావు,పొందల ప్రసాద్,వైకుం ఠరావు,మన్మ ధరావు, శ్రీనివాస్, వెంకటరమణ, జోత్స్న, బల్లెడ రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

వేడుకలు కూడా సమాజానికి ఉపాయోగపడేలా చూసుకోవాలి : లయన్ డా.పైడి సింధూర

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: కొన్ని వేడుకలు కూడా సమాజానికి ఉపాయోగపడేలా ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకుంటే, కొంతమంది నిస్సహాయకులకు అండగా నిలవచ్చని, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ నూతన అధ్యక్షురాలు లయన్ డా. పైడి సింధూర సోమవారం అన్నారు. స్థానిక కెల్లా వీధికి చెందిన కొల్లి. రాము జన్మదినం సందర్భంగా నగరంలో పేదలకు అన్నవితరణ చేపట్టారు. ప్రముఖ వైద్యురాలు, సింధూర హాస్పిటల్ ఎండి లయన్ డా. పైడి సింధూర ముఖ్య అతిధిగా పాల్గొని, నైట్ షెల్టర్ నివాసకులకు అన్నప్రసాదాన్ని అందించి మాట్లాడుతూ నేటి దాత రాము, ఏసీ మెకానిక్ గా పని చేస్తూ సామాజికసేవకు ముందుకు రావటం హర్షణీయమని, జన్మదిన, పెళ్లిరోజు వేడుకలతో పాటు ఇతరాత్ర వేడుకలను పేదల మధ్య జరుపుకొని, వారికి అవసరమైన చిన్న చిన్న అవసరాలను తీర్చే బాధ్యతను ప్రతీ ఒక్కరూ తీసుకుంటే, వారి అవసరాలు తీరటమే కాకుండా, ఒంటరిగా గడుపుతున్న వారి జీవితానికి మానమున్నామనే భావన కలుగుతుందని, తద్వారా ఇంకొన్ని రోజులు ఆనందంగా గడుపుతారన్నారు. ఇటీవలే షెల్టర్ బాధ్యతను చేపట్టిన చేయూత మేమున్నాం అధ్యక్షురాలు వైశ్యరాజు.వెంకటలక్ష్మి, ఇక్కడ ఉండే నిస్సహాయకులకు అండగా నిలుస్తూ, నగర సేవకుల సహకారంతో ముందుకు తీసుకెళ్తుండటం మంచి తరుణమన్నారు. చేయూత మేమున్నాం అధ్యక్షురాలు వైశ్యరాజు.వెంకటలక్ష్మి మాట్లాడుతూ నేటి దాత కొల్లి. రాము, తన అన్నయ్య కొల్లి. శివ ను స్ఫూర్తిగా తీసుకొని ఈ రోజు కార్యక్రమం నిర్వహించారని, లయన్ నూతన ఉపాధ్యక్షులు ఉర్లం.శివతేజ పట్నాయక్, రెడ్ క్రాస్ ప్రతినిధి నంది. ఉమా శంకర్ అందిస్తున్న సహకారంతో ఇక్కడ కొన్ని సమస్యలు తీరుతున్నాయన్నారు. రానున్న రోజులలో అన్ని స్వచ్ఛంద సంస్థలను కలుపుకుంటూ, నైట్ షెల్టర్ కు పూర్వవైభవం తీసుకు వస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లి రాము కుటుంబ సభ్యులు, అన్నయ్య కొల్లి శివ, ఝాన్సి, స్నేహితులు సురేష్, విక్కీ, షరీఫ్, షెల్టర్ సేవకులు ఉర్లం శివతేజ, నంది ఉమా శంకర్, నైట్ షెల్టర్ నివాసకులు పాల్గొన్నారు.

ఆఫ్ షోర్ నిర్వాసితుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఆఫ్ షోర్ నిర్వాసితుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, నిర్వాసితుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. సింహాచలం లు డిమాండ్ చేశారు. నిర్వాసితులతో కలిసి జిల్లా గ్రీవెన్స్ ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 18 ఏళ్లు కావస్తున్న ప్రాజెక్టు పని నత్తనడకగా సాగుతోందని ధ్వజమెత్తారు. నిర్వాసితులు చాలా రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న కూటమి ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం అన్యాయమన్నారు. రిజర్వాయర్ పనులు ప్రారంభించి చాలా ఏళ్లు గడుస్తున్న, ప్రాజెక్టు అంచనా వ్యయం పెంచినప్పటికీ, నిర్వాసితులకు చెల్లించవలసిన పరిహారం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. జిల్లాలో ఉన్న మంత్రులు, పలాస,పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే లు జోక్యం చేసుకొని నిర్వాసితులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సమస్య పరిష్కారమయేంతవరకు ఎంతటి పోరాటమైన కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. 18 ఏళ్ల నిండిన యువతి, యువకులకు యూత్ ప్యాకేజీ మంజూరు చేయాలని, నిర్వాసితులందరికీ ఇల్లు నిర్మించి ఇవ్వాలని,2013 భూ సేకరణ చట్ట ప్రకారం భూములకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. హిరమండలం నిర్వాసితులకు ఇచ్చిన 460 జీవో ప్రకారం పూర్తిస్థాయి ప్యాకేజీ ఇవ్వాలన్నారు. నిర్వాసితుల న్యాయమైన సమస్యలు పరిష్కార విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కారం చేయాలని , లేనియెడల భవిష్యత్తులో నిర్వాసితులతో కలిసి మరిన్ని పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ బయటికి వచ్చి నిర్వాసితుల సమస్యలను విని పరిష్కరించాలని నినదించారు. డి ఆర్ వో బయటికి వచ్చి నిర్వాసితులతో మాట్లాడి మీ సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్, ప్రభుత్వం దృష్టిలో పెట్టి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం యుగంధర్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లండ వెంకటరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శు లు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శిర్ల ప్రసాద్, చీపురుపల్లి గ్రామ సర్పంచ్ ఈశ్వర రావు పెద్ద ఎత్తున నిర్వాసితులు పాల్గొన్నారు.

జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీకి నివాళులు

విశాలాంధ్ర-రణస్థలం: విశాలాంధ్ర బిజెపి యొక్క సైద్ధాంతిక మాతృ సంస్థ అయిన భారతీయ జనసంఘ్ స్థాపకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా సోమవారం చిత్ర పటానికి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో యువనాయకుడు నడుకుదిటి తేజబాబు ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతమాత సేవలో ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన చురుకైన వ్యక్తిత్వం దేశంలోని ప్రతి తరానికి స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తిరుపతిపాలెం సర్పంచ్ ఆకుల రవికుమార్, ఫిషరీష్ సెల్ జిల్లా అధ్యక్షులు కరాటే లక్ష్మణ్, జిల్లా సెక్రటరీ సురేష్ కుమార్, బిజెపి మండల మాజీ అధ్యక్షులు దన్నాన లక్ష్మణరావు, ప్రసాద్, వెంకటేష్ పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

జాబ్ మేళా సద్వినియోగం చేసుకున్న నిరుద్యోగులు

విశాలాంధ్ర-టెక్కలి: జెకెసి, క్యాంపస్ రిక్రూట్మెంట్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ డీఆర్.టి. గోవిందమ్మ అధ్యక్షత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు జాబ్ మేళా ద్వారా జాబ్ కల్పించే విధంగా కంపెనీలు ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. నిరుద్యోగులకు ప్రతి జాబ్ మేళా అవసరమని, ప్రతి ఒక్కరూ దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ జాబ్ మేళా ను కోఆర్డినేటర్ ఝాన్సీ రాణి పర్యవేక్షించారు. సుమారు 246 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలో పాల్గొనగా 182 మందిని షార్ట్ లిస్ట్ చేసి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు బిటి. ఇవెంజీల్, బి.ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ

విశాలాంధ్ర-టెక్కలి: నూతన మండల రెవెన్యూ అధికారిగా బి. సత్యనారాయణ సోమవారం బాధితులు స్వీకరించారు. సంతకవిటి తహసిల్దారుగా పనిచేసిన సత్యనారాయణ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ ఇన్చార్జి తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న రవికుమార్..సత్యనారాయణకి బాధ్యతలు అప్పగిం చారు. కొంతకాలంగా ఇన్చార్జ్ తహసిల్దార్లతో ఉన్న మండలానికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో రెగ్యులర్ తహసిల్దార్ నియామకం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్ కు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటి నిరంజన్, సిఎస్డిటి అనిల్ పాత్ర, ఆర్ఐ కే డిల్లేశ్వరరావు, వీఆర్వో నాగ రాజు, మండల సర్వేయర్ బాలిరెడ్డి, సచివాలయాల సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఐతమ్ అధ్యాపకునికి డాక్టరేట్

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్లేస్ మెంట్ విభాగంలో గణిత శాస్త్ర బోధకులుగా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ వివివి ఎస్ఎస్పిఎస్ శ్రీకాంత్ కు గీతం డీమ్డ్ టు విశ్వ విద్యాలయం నుంచి క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఆల్మోస్ట్ సెమిహాటింగ్ డిస్ట్రిబ్యూ లాటస్ పరిశోధనలో డాక్టరేట్ డిగ్రీ ను ప్రధానం చేసిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి.నాగేశ్వరరావు సోమవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డిగ్రీను ఈ కళాశాల అధ్యాపకులు చెందడంపట్ల డైరెక్టర్ నాగేశ్వరరావు, తోపాటుగా ప్రిన్సిపాల్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, ఆర్ అండ్ డి డీన్ శ్రీరాములు, ప్లే స్మెంట్ అధికారి ఎంఎస్విఎస్ఎస్ సంతోష్ మరియు తోటి బోధన బోధనేతర సిబ్బంది డాక్టర్ శ్రీకాంత్ ను అభినందించారు.

చదువుకున్న పాఠశాలలోనే ఉపాధ్యాయునిగా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి: కంచిలి మండలానికి చెందిన బుడ్డెపు కామేష్‌రెడ్డి గతంలో ఒక రాజకీయపార్టీలో కీలకమైన నాయకుడిగా మన్ననలు పొందారు. ఆయన ఎన్నో ఏళ్లుగా రాజకీ యాల్లో రాటుదేలి అటు రాజకీయ పార్టీకి ఇటు ప్రజలకు విశేష సేవలందించేవారు. సుమా రు రెండేళ్ల క్రితం ఆయన తలరాత ఒక్కసారిగా మారిపో యింది. కోర్టులో నలుగుతున్న 1996 డీఎస్సీ అభ్యర్థులకు గత ప్రభుత్వం ఎంపిఎస్ పద్ధతిలో ఉపా ధ్యాయ ఉద్యోగాలు కల్పించడంతో అందులో కామేష్‌రెడ్డి కూడా ఒక ఉపాధ్యాయుడు కావడం ఒక్క సారిగా ఆయన రాజకీయం నుంచి ప్రభుత్వ ఉద్యోగంలోకి వెళ్లారు. బాల్యంలో అదే పాఠశాలలో ప్రాథమిక విద్య అభ్యసించిన కామేష్‌రెడ్డి ప్రస్తుతం ఉపాధ్యా యుడుగా రావడంతో ఆయన ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. తొలిరోజున పాఠ శాల విద్యా ర్థులతో ఎంతో ఆనందంవ్యక్తం చేసారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-నందిగాం: మండలం మద్దిలవానిపేట జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నందిగాం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మెట్ట.లోకనాథం అనే వ్యక్తి మృతిచెందాడు. స్థానికుల వివరాలు మేరకు లోకనాథం టెక్కలి నుండి ద్విచక్రవాహనంపై గ్రామానికి వెళ్తున్న క్రమంలో పలాస వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం వెనుక నుండి ఢీకొనడంతో అక్కడి కక్కడే మృతిచెందాడు. నందిగాం పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

23 నుండి 28 వరకు మీజిల్స్ రుబెల్లా స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: మీజిల్స్ రూబెల్లా స్పెషల్ డ్రైవ్ జూన్ 23 నుండి జూన్ 28 వరకు జిల్లా వ్యా ప్తంగా ఇమ్యూనైజేషన్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు వెల్ల డించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరి ష్కార వేదికలో 2వ విడత మీజిల్స్ రుబెల్లా నిర్మూలనా కార్యక్రమం బ్యానర్‌ను ఆవిష్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. అనిత మాట్లాడుతూ మీజిల్స్ రుబెల్లా స్పెషల్ డ్రైవ్లో భాగంగా జూన్ 23 నుండి జూన్ 28 వరకు జిల్లా వ్యాప్తంగా ఇమ్యునైజేషన్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలక్టర్ డి.పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ వేణుగోపాల్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా రామ్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా పిర్యాదులు చట్ట పరిధిలో పరిష్కారం చూపాలి

అదనపు ఎస్పీ కెవి రమణ
(పిజిఆర్ఎస్) 58వినతలు స్వీకరణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం: స్పోర్ట్స్,/క్రైం:ప్రజా పిర్యాదులు చట్ట పరిధిలో పరిష్కారం చూపాలి అని, ప్రజా ఫిర్యాదుల స్వీకరణ పరిష్కార వేదిక కార్యక్రమంలో (పిజిఆర్ఎస్) స్వీకరించే పిర్యాదులు పరిష్కారానికి శ్రద్ధ వహించి ఆయా పిర్యాదులుకు ప్రాధాన్యత ఇచ్చి, త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ అధికారులను అదనపు ఎస్పీ కె.వి.రమణ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార కార్యక్రమంలో అదనపు ఎస్పీ 58 మంది పిర్యాదు దారులు నుంచి వినతలు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి,ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు.వృద్ధులు, వికలాంగుల అర్జీ దారులు వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆయా ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయకుండా, తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని అదనపు ఎస్పి కెవి రమణ అధికారులను ఆదేశించారు.

భీజామృతంతో శుద్ధి చేస్తే తెగుళ్లు దూరం

విశాలాంధ్ర-కవిటి: భీజామృతంతో విత్తనాలను శుద్ధి చేస్తే ఎటువంటి తెగుళ్లు రాకుండా పం టను సంరక్షించుకోగలమని డీఎంఎంటీ తుల సయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం శిల గాం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగం గా విత్తన శుద్ధిపై రైతులకు అవగాహన కల్పిం చారు. భీజామృతంను ఆవుపేడ 5 కేజీలు, ఆవు మూత్రం 5 లీటర్లు తీసుకుని ఒక గుడ్డలో పేడ ను మూటకట్టి ఒక కర్రసాయంతో బకెటు నీ టిలో వేలాడదీసి అందులో ఆవుమూత్రం వేసి దానిని 12 గంటల తరువాత ఆ మూటలో ఉన్న ఆవుపేడను బాగా పిసికిన తరువాత భీజామృతం తయారవుతుందని తెలిపారు. విత్తనశుద్ధి చేసేటప్పుడు కొద్దిగా సున్నం కలిపి వరి విత్తనాలుపై తడిపొడిగా చల్లికొని దాన్ని కలిపి నీడలో ఆరబెట్టిన తరువాత పొలంలో వేసుకుంటే ఎటువంటి తెగుళ్లు రావని తెలిపారు. దీన్ని ఆకు కూరలు, కాయగూరల విత్తనాల్లో కూడా ఇలా చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీఆర్పీలు సంతోషి, స్వాతి, జయ, రైతులు పాల్గొన్నారు.

30లీటర్ల నాటుసారాతో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కంచిలి మండలం అరవసరియాపల్లి గ్రామంలో సోమవారం 30లీటర్ల నాటుసారాతో ధర్మాన ఆదయ్య అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సోంపేట ఎక్సైజ్ సీఐ జి.వి.రమణ తెలిపారు. సోమవారం నిర్వహించిన దాడుల్లో ఒడిశా నుంచి 300 నాటుసారా ప్యాకెట్లు తీసుకుని వస్తుండగా ఎఎస్‌పల్లి గ్రామం వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నాటుసారాను స్వాధీనం చేసుకుని నిందితుడిని సోంపేట కోర్టులో హాజరు పర్చగా 14 రోజుల రిమాండ్ విధించారు. ఈ దాడుల్లో ఎస్సై గురుమూర్తి, కానిస్టేబుళ్లు మార్కారావు, భానుప్రసాద్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

ఐఐఐటికి దండుగోపాలపురము విద్యార్థిని సమజ్ఞ ఎంపిక

విశాలాంధ్ర సంతబొమ్మాళి. : సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల చెందిన విద్యార్థిని చక్క సమజ్ఞ నూజివీడు లో గల ట్రిబుల్ ఐటీ కి ఎంపికయ్యారు. ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్షల్లో 584 మార్కులు సాధించి సంతబొమ్మాళి మండలం టాపర్గా నిలిచారు. ప్రధానోపాద్యాయులు పిట్ట గంగన్న, ఉపాధ్యాయులు పాటశాలలో అభినందించారు.

ఈ సందర్భంగా ప్రధానోపాద్యాయులు మాట్లాడుతూ ఐఐఐటీ విద్యాసంస్థ మంచి ప్రఖ్యాత సంస్థ అని అందులో సీట్లు పొందటం గొప్ప విషయమని అన్నారు. 2024 లో ఈ విద్యార్థిని అక్క చక్క.అనిత సైతం శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ లో సీట్ సాధించారు. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు అక్కచెలేళ్ళు సీట్లు సాధించటం విశేషమని అన్నారు. బాగా చదివి పాటశాలకు, తల్లితండ్రులకు పేరుతేవాలని మంచి స్థాయిలో స్థిరపడాలని కోరారు. ఈకార్యమములో ఉపాధ్యాయులు తూట భాస్కం రావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీరావు, జె.శ్రీనివాసరావు, మురళీధర రాజు, రాము, సూర్య ప్రకాష్, ఉమ, శ్రీధరు, విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, పాతశాల కమిటీ సభ్యులు విద్యార్థినీ తల్లదండ్రులను అభినందించారు.

39 కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: మునుపెన్నడూ లేని విధంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితకు టుం బాలకు అందించిన ఘనత కూటమి ప్రభుత్వ నా య కులకు దక్కుతుందని స్థానిక ఎమ్మెల్యే రవికుమా ర్ సతీమణి మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. నియోజక వర్గంలోని సరుబుజ్జిలి మండలంలో బాధిత 39 కుటుంబాలకు చెక్కులతో పాటు ఎల్ ఓ సి లను స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు సోమవారం అందించారు. సీఎంఆర్ఎఫ్ విభాగం నుండి నిస్సహాయత కుటుం బాలకు కూటమి ప్రభుత్వం వచ్చినా ఏడాదిలోనే కోటి 30 లక్షలు రూపాయల పైచిలుకు సీఎంఆర్ఎఫ్ విభాగం నుండి నిధులు తెచ్చి బాధిత కుటుంబాలకు చెక్కులు మరియు ఎల్ ఓ సి లు అందించిన ఘనత కూన రవికుమార్ కు దక్కుతుంది. ఆమదాలవలస నియోజకవర్గం సరుబుజ్జిలి మండలం లోని డకరవ లస గ్రామానికి చెందిన కరణం నంద కిషోర్ కుటుం బానికి 2,40,000 రూపాయలు, కొత్తకోట గ్రామానికి చెందిన సోల జ్యోతి కుటుంబానికి 36,000 రూపా యలు,రొట్టవలస గ్రామానికి చెందిన గుజ్జల సింహాచలం కుటుంబానికి 51,000 రూపాయలు మరియు బెవర రామారావు కుటుంబానికి 57,000 రూపాయ లు, షలాంత్రి గ్రామానికి చెందిన యార్లంకి పద్మావతి కుటుంబానికి 95,000 రూపాయలు, సింధూవాడ గ్రామానికి చెందిన జనపల వెంకన్న కుటుంబానికి 59,000 రూపాయలు, తెలికిపెంట గ్రామానికి చెంది న వొన్న నరసింగరావు కుటుంబానికి 59,000 రూపా యలు,, ఏ ఎల్ నగరం గ్రామానికి చెందిన బిర్లంగి భాస్కర రావు కుటుంబానికి 1,08,000 రూపాయలు సీఎంఆర్ఎఫ్ విభాగం నుండి లబ్ధిదారులు కుటుంబా లకు ఆమదాలవలస శాసన సభ్యులు మరియు పి యుసి చైర్మన్ కూన రవి కుమార్ సతీమణి పొందూరు మాజీ ఎంపీపీ కూన ప్రమీలమ్మ అందజేశారు. ఈ కార్యక్రమం లో సరుబుజ్జిలి మండల కూటమి ముఖ్య నాయకులు డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్యం, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నం దివాడ గోవిందరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అంబాల రాంబాబు, రొట్ట వలస గ్రామమాజీ ఎంపీ టీసీ తాడెల రమణ పాల్గొన్నారు.

ప్రజా పక్షపాతి విశాలాంధ్ర

పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు దువ్వాడ
పలాసలో ఘనంగా విశాలాంధ్ర 73వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-పలాస: ప్రజా పక్షపాతి విశాలాంధ్ర దినపత్రిక అని పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్ (బాబా) అన్నారు. విశాలాంధ్ర 73వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం కాశీబుగ్గ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పలాస విశాలాంధ్ర ఆర్.సి. ఇంచార్జ్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు ధనేశ్వర మహారణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలాస మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 1952 లో ప్రారంభమైన విశాలాంధ్ర దినపత్రిక ఈనాటికి ప్రజాదారణ పొందుతుందంటే ఆ పత్రిక ప్రజల మనోభావాలకు ఎంత దగ్గరగా ఉందో అర్థమవుతుందని అన్నారు. అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని బడుగు, బలహీన, పీడిత, తాడిత వర్గాలకు అండగా నిలుస్తూ ప్రభుత్వానికి ప్రతిపక్ష పాత్రగా నిలిచిన విశాలాంధ్ర మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆకాం క్షించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ వాటి పరిష్కారానికి మార్గదర్శకం చూపుతున్న విశాలాంధ్ర మరెన్నో విజయాలు సాధించాలని అన్నారు. మాజీ జర్నలిస్ట్ న్యాయవాది ఫయాజ్ అహ్మద్ (గని) సిపిఐ నాయకులు చాపర వేణు చిక్కోలు జగదీష్, రామానంద స్వామి, రాజు లు మాట్లాడుతూ విశాలాంధ్ర నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ఎలక్ట్రాన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నేతాజీ, కొంచాడ రవి, ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు రాము, హరి, రమణ, నాని, శ్రీను, తిరుమల, దుర్యోధన మహారణ, రమేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధికి ఢిల్లేశ్వరరావు విశిష్ట సేవలు

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సంపత్ రావు కిషోర్

విశాలాంధ్ర-పలాస: విద్యారంగా అభివృద్ధికి ఢిల్లేశ్వరరావు మాస్టర్ విశిష్ట సేవలు అందించారని, నాలుగు దశాబ్దాలకు పైగా విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో విశేషంగా కృషి చేశారని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సంపత్ రావు కిషోర్ అన్నారు. ఆదివారం స్థానిక కె.వి.ఆర్ కళ్యాణ మండపంలో యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు ప్రేమించాలని బడుగు బలహీన వర్గాలు విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో 36 ఏళ్ళుగా పని చేస్తూ ఎంతో మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్ది ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మాస్టర్ లఖినాన డిల్లేశ్వరరావు అని అన్నారు. పాఠశాలలను బలోపేతం చేయడం, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేసిన వ్యక్తి డిల్లేశ్వరరావు మాస్టర్ అని కొనియాడారు. ఏ పాఠశాలలో పని చేసిన అంకిత భావంతో పని చేసేవారని, ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సర్వసాధారణమని విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపుగా నిలుస్తాయని అన్నారు. అనంతరం లఖినాన డిల్లేశ్వరరావు మాట్లాడుతూ తాను ఉద్యోగ విరమణ చేసిన విద్యార్థులకు తన వంతుగా విద్యను అందించి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా యూటిఎఫ్ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం ఢిల్లేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలాస మండల విద్యాశాఖ అధికారి సి హెచ్ శ్రీనివాసరావు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబురావు, ఎల్. వి. చలం సీనియర్ నాయకులు బొడ్డేపల్లి మోహన్ రావు కే దాలయ్య బల్ల చిట్టి బాబు. పలాస మండల శాఖ అధ్యక్షులు టీ జయరాంఎస్ వి రమణ తమ్మినాన ఎర్రన్న ఉప్పాడ రమేష్ ఎస్ మోహన్ రావు కే ప్రసాద్ రావు, గున్న మధుసూదన రావు, కంసరాన ప్రసాదరావు, గుంట కోదండరావు, బల్ల చిట్టిబాబు, కంచరా నా జయరాం, కంచరాన రమే ష్, జి. నాగేశ్వరరావు, చందు, బెండి లక్ష్మి, గొండు మధు, ఎస్. వెంకటరమణ, పురుషోత్తం, భానుమతి, మెట్ట మోహన్ రావు, ఎస్.వి పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జలుమూరు నూతన వైద్యాధికారిణిలుగా సుజాత సంధ్యా బాధ్యతలు

విశాలాంధ్ర-జలుమూరు: ప్రాథమిక వైద్యాధికారిణులుగా డాక్టర్ జిసుజాత డాక్టర్ ఎం సంధ్య సోమవారం నూతన వైద్యాధికారులుగా బాధ్యతలు చేపట్టారు. ఉర్లాం నుండి సుజాత సంతబొమ్మాళి నుండి సంధ్య ఇక్కడ వైద్యాధికారులుగా నియామకం అవ్వడం బాధ్యతలు చేపట్టారు. ఇద్దరు వైద్యాధికారులకు జలుమూరు సిబ్బంది స్వాగతం పలికి అభినందించారు. ప్రజల కోసం వైద్య సేవలు ఎల్లవేళలా అందాలని వారు సిబ్బందిని కోరారు.

పేద ప్రజలకు సక్రమంగా సేవలు అందించాలి

- 108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఓఈ

విశాలాంధ్ర-టెక్కలి: రాష్ట్రంలో అత్యవసర ఆపదలో ఉన్న పేద ప్రజల కొరకు ప్రవేశపెట్టిన 108 వాహన సేవలు సక్రమంగా ప్రజలకు అందించాలని డివిజన్ ఓఈ ఎం. రంగ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఉన్న రెండు 108 అంబులెన్స్ వాహనాలను సోమవారం ఆయన అకస్మిక తనిఖీ చేశారు. వాహనంలో ఉన్న పరికరాలు, మందులు, రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ ను మండల ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. 108 వాహనం 24 గంటలు అందుబాటులో ఉండాలని, పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ తనిఖీలలో 108 ఈఎంటి శ్రీనివాస్ బెహరా, దేవాది శ్రీనివాసరావు, పైలెట్ మెట్ట సతీష్, సాహుకారి రాజేష్ ఉన్నారు.

నిరుద్యోగ భృతి వెంటనే కల్పించాలి

- వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్

విశాలాంధ్ర-టెక్కలి: నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి కల్పించాలని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ పేర్కొన్నారు. వైసిపి అధిష్టానం ఆదేశాలు మేరకు కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న యువత పోరు కార్యక్రమానికి సోమవారం వైసీపీ నాయకులు, యువకులతో కలిసి కలెక్టరేట్ కు బయలుదేరే ముందు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. నిరుద్యోగులను నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. అనంతరం యువత పోరు పోస్టర్ తో ర్యాలీగా కలెక్టరేట్ కు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

తేనే టీగల పెంపకం రైతులకు లాభదాయకం

ఏపీఎం గొడబ ప్రసాదరావు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : తేనే టీగల పెంపకం ద్వారా రైతులు ఆర్థికాభివృద్ధి చెందుతారని ఎపిఎం గొడబ ప్రసాదరావు అన్నారు. సోమవారం వజ్రపుకొత్తూరు మండల సమాఖ్య కార్యాలయంలో రైతుల ఉత్పత్తు దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఎం నారాయణరావు మాట్లాడుతూ తేనే టీగల పెంపకం వలన రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, దీంతో ఆర్థికాభివృద్ధి చెందుతారని అన్నారు. మార్కెట్‌లో తేనేకు మంచి గిరాకీ ఉందని, కె.జి తేనే 1000 రూపాయల వరకు అమ్మకాలు జరుగుతున్నాయని అన్నారు. ఒక్కొక్క రైతు పది బాక్సుల్లో తేనే టీగలు పెంచితే ఆర్థికాభివృద్ధి చెంది కుటుంబ పోషణకు సరిపోయే ఆదాయం పొందుతారన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌పివో ఎపిఎం ఈశ్వర్, ఎఫ్‌పివో కోశాధికారి పోతనపల్లి పద్మావతి, సౌజన్య, రైతులు ధర్మారావులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కోసం ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలం తీర గ్రామమైన రామయ్యపట్నం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిపోయి పాఠశాల ఖాళీ అయిపోయిందని ఆ గ్రామస్తులు ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ దృష్టికి తీసుకు వెళ్లారు. గ్రామానికి చెందిన టీడీపీ నేతలు నిట్ట గోపాల్, రాజారావుల ఆధ్వర్యంలో పలువురు ఎమ్మెల్యే అశోక్‌ను సోమవారం కలిసి ఈ సమస్యపై వినతిపత్రం అందించారు. ప్రస్తుతం ఇద్దరు ఉపాధ్యాయులే మిగిలారని ఇలాయితే ప్రభుత్వ పాఠశాలపై ఆధారపడిన మత్స్యకారులకు విద్యాపరంగా తీవ్ర ఇబ్బందులు ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద మత్స్యకార సామాజికవర్గ పిల్లలు సుదూరంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలకు వెళ్లలేక, చదివించే స్థోమత లేక గ్రామంలోనే ప్రభుత్వ బడిలోనే చదువుతున్నారని పేర్కొన్నారు. 15ఏళ్ల చరిత్ర కలిగిన రామయ్యపట్నం పాఠశాలల్లో ప్రస్తుతం 1 నుంచి 8వ తరగతి వరకు పెద్దసంఖ్యలో పిల్లలు ఉన్నారని ఈ పరిస్థితుల్లో ఇద్దరు ఉపాధ్యాయులతో ఇక్కడ విద్యాభివృద్ధి ఎలా సాధ్యమని అన్నారు. రామయ్యపట్నం గ్రామ పరిస్థితులు, ఇక్కడ ప్రభుత్వ విద్యకు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా వెంటనే ఉపాధ్యాయులను భర్తీ చేయించేందుకు తగు విధంగా కృషి చేయాలని కోరారు.

నాణ్యమైన ఇచ్చిన ప్రసాదించడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని మండలం కురుడు పంచాయితీ పాకివలస గ్రామానికి చెందిన దేశం నేతలు చింతల సింహాచలం, మన్నెం మల్లేష్ అన్నారు. సోమవారం పాకి వలస మండల పరిషత్ పాఠశాలలో ప్రభుత్వం అందజేసిన పాఠ్య పుస్తకాలు, బ్యాగులు, ఏకరూపు దుస్తులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పుస్తకాలు, బ్యాగులు మీద వారి నేతల ఫోటోలు ముద్రించుకొని నాణ్యతలేని సామాగ్రిని అందజేసేవారని, అవి కొద్ది రోజులకే కుక్కలు చించిన విస్తరిల తయారయ్యావని విమర్శించారు. అయితే నేటి కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు మంచి ఉద్దేశంతో ఈ పథకానికి సర్వేపల్లి రాధాకృష్ణ నామకరణం చేసి ప్రవేశ పెట్టడం వల్ల భావితరాలకు మహనీయులను మనం చేసే విధంగా ఉండడంతో పాటు నాణ్యమైన దుస్తులు, బ్యాగులు, పుస్తకాలు అందజేయడం జరుగుతుందని, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షణ్ముఖరావు, ఉపాధ్యాయ బృందం, గ్రామానికి చెందిన నేత చింతల కృష్ణారవు పాల్గొన్నారు.

డా. శ్యాం ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి

విశాలాంధ్ర-మందస: దేశ సమైక్యత సమగ్రతల కోసం ప్రాణాలర్పించిన నిస్వార్థ దేశభక్తుడు జన సంగ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదానం సందర్భంగా సోమవారం మందసలో బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జనసంఘ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బాటలో నేటి తరం పయనించాలని వారు కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పొందర దుదిష్టి పాత్రో హడ్డి గౌడ్ సవర జాదవ్ రట్టి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నిత్య నూతనంగా భోదించాలి

గురుకుల కరస్పాండెంట్ కింతలి అశోక్ వర్ధన్

విశాలాంధ్ర-పలాస: ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారు నిరంతరం నైపుణ్యాలు నేర్చుకోవాలని అప్పుడే విద్యార్థులకు సరికొత్త పాఠ్యాంశ బోధన జరుగుతుందని శ్రీ గురుకుల విద్యాసంస్థ కరస్పాండెంట్ కింతల అశోక వర్ధన అన్నారు. సోమవారం తమ స్కూల్లో ఉపాధ్యాయులకు మెరుగైన ఆధునిక పాఠ్యాంశ అంశాల్లో శిక్షణ కోసం కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేశారు. ప్రధానంగా విద్యార్థుల మానసిక పరిస్థితుల అర్థం చేసుకుంటూ పాఠ్యాంశ బోధన చేయటం, అలాగే విద్యార్థుల్లో నేర్చుకునే తత్వాన్ని పెంపొందించడం పై శ్రద్ధ తో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ సైకాలజిస్ట్ లైఫ్ కోచ్ జెట్లీ దొంతల, కమ్యూనికేటివ్ ఇంగ్లీష్ ఎక్స్పర్ట్ విద్యా చంద్రశేఖర్ శిక్షకునిగా పాల్గొని శిక్షణ ఇచ్చారు. టీచర్లు నిత్య నూతనంగా భోదించాలని, అందుకోసం ప్రత్యేకించి ప్రతి ఉపాధ్యాయుడు సాధన చేయాలనీ జట్ల భోదించారు. విద్యార్థి కి చదువు అంటే ఆనందాన్ని గుర్తు చేసేలా. టీచింగ్ ఉండాలని మెలుకువలు నేర్పించారు. కమ్యూనికేటివ్ ఇంగ్లీష్ తో మరో జీవితం లభిస్తుందని, ప్రతి ఉపాధ్యాయుడు, విద్యార్థి తన కమ్యూనికేషన్ ను అత్యంత ఆకర్షనీయంగా మార్చుకోవాలని చంద్ర శేఖర్ పేర్కొన్నారు. ప్రాక్టికల్ పద్దతిలో శిక్షణ అందించి మెప్పించారు. అనంతరం, శ్రీ గురుకుల విద్యాలయం యాజమాన్యం ఫ్యాకల్టీ అంతా ట్రైనర్స్ చంద్ర శేఖర్, జట్ల ను ఘనంగా సత్కరించారు.

అప్పటి మాటలే నేటి కార్యకర్తలకి స్ఫూర్తి

- బిజెపి మండల అధ్యక్షులు జర్జన రాంజీ

విశాలాంధ్ర-టెక్కలి: దేశ సమైక్యత, సమగ్రతల కోసం ప్రాణాలర్పించిన నిస్వార్థ దేశభక్తుడు, జనసంఘ్ వ్యవస్థాపకుడు డా. శ్యాం ప్రసాద్ ముఖర్జీ అప్పటి మాటలే నేటి కార్యకర్తలకి స్ఫూర్తిని నింపిందని బిజెపి మండల అధ్యక్షులు జర్జన రాంజీ పేర్కొన్నారు. బలిదాన దివాస్ సందర్భంగా మండలంలోని టెక్కలి రామకృష్ణ మఠం, తిర్లింగి, విక్రమపురం, తొలిసురుపల్లి గ్రామాల పోలింగ్ బూతులలో ఆయన చిత్రపటాలు ఏర్పాటు చేసి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య చంద్రులు ఉన్నంతవరకు సుందర కాశ్మీర్ మనదే మనదే అంటూ నినాదాలు చేస్తూ ఆనాటి జమ్మూ కాశ్మీర్ మనదే అంటూ 370 ఆర్టికల్ రద్దు చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమానికి నాంది పలికిన మహోన్నతమైన నేత, ఆనాటి ప్రారణే జమ్మూ కాశ్మీర్ మన భూభాగంలో చేరిందని, అప్పటి ఆయన మాటలే నేటి కార్యకర్తలకి స్ఫూర్తిని నింపిందని తెలిపారు. నేటి బిజెపి పార్టీ కార్యకర్తలు అందరూ కూడా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశలతో ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ం కన్వీనర్ నడుపూరు లక్ష్మీనారాయణ, బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి, ఎస్టీ మోర్చా అధ్యక్షులు జన్ని పరమేశ్వరరావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధూపాన రాజ్ కుమార్ రెడ్డి, మండల మాజి అధ్యక్షులు గూనా మీనా కుమార్, మండల ప్రధాన కార్యదర్శిలు నేతింటి రాజారావు మరియు శాసనపురి శ్రీను, మండల ఉపాధ్యక్షులు పిట్ట రామ్మోహన్ రావు, శోభమ్మ, రాము తదితరులు పాల్గొన్నారు.

హోరెత్తిన వైసీపీ యువతపోరు

- భారీగా ర్యాలీ నిర్వహించిన వైసీపీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: వైసీపీ యువజన విభాగం సోమవారం నిర్వహించిన యువత పోరు కార్యక్రమం లో యువత, వైసీపీ శ్రేణులు భారీగా పాల్గొని నగరం లో హోరెత్తింది. వైసిపి అధినేత పిలుపు మేరకు జిల్లా లోని వైసీపీ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ యువజన విభాగంతో పాటు జిల్లాలోనీ పలువురు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కలెక్టరేట్ రోడ్డులో గల జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి జడ్పీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం డిఆర్‌ఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ పార్టీ పరిశీలకులు కుంభ హరిబాబు, మాజీ మంత్రి, జిల్లా వైసీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, మాజీ ఎమ్మెల్యేలు రెడ్డి శాంతి, గొర్లె కిరణ్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ పిరియ విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు టెక్కలి, ఆమదాలవలస నియోజవర్గాల పార్టీ ఇంచార్జిలో పేరాడ తిలక్, చింతాడ రవికుమార్ తదితరులు మాట్లాడుతూ చంద్రబాబు అంటేనే నమ్మించి మోసం చేయడంలో దిట్టని, ఎన్నికల హామీల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా ప్రజలను మరోసారి మోసం చేసిన ఘనత బాబుకే దక్కుతుందన్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు నియమించిన వాలంటీర్లకు పదివేలు ఇస్తామని గద్దెనెక్కిన బాబు వారిని తొలగించారని, నిత్యవసర సరుకులు ప్రజల గుమ్మం వద్దకి చేర్చేలా తీసుకువచ్చిన ఎండియూ ఆపరేటర్లను తొలగించిన పాపం కూడా బాబుకే దక్కిందన్నారు. మెగా డీఎస్సీ అంటూ యువతను దగా చేసి నామమాత్ర పోస్టులతో డీఎస్సీ నిర్వహించారని విమర్శించారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని మాట ఇచ్చి ఏడాది అవుతున్న వారికి మృతి కల్పించలేదని ధ్వజమెత్తారు. ప్రతి నియామకాల్లో కూడా రాజకీయ సిఫార్సులకి ప్రాధాన్యతనిస్తూ సామాన్యులు కుచ్చుటోపి పెడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సంబరాలు చేసుకుంటుందని, కూటమి నాయకులకి పండగ తప్ప రాష్ట్ర ప్రజలకు కూటమి పాలనలో ఒరిగిందేమీ లేదన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత రావడంతో ప్రజల దృష్టిని మళ్లించేందుకు దుర్మార్గపు ఆలోచనతో వైసిపి పై బురద చెల్లె ఎందుకు ఎన్నో కుతంత్రాలు పండుతున్నారని వాటన్నిటినీ ప్రజలు పరిశీలిస్తూనే ఉన్నారని అన్నారు. కూటమి పాలనపై ప్రజలు విసిగిపోయారన్నారు. దానికి నిదర్శనమే నేటి యువత పోరుకు యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కుయత్తులు పండిన వైసీపీ నాయకులు భయపడే ప్రతి లేదని, కూటమి పాలనను ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమం లో యువజన నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య, తమ్మినేని చిరంజీవి నాగ్, మెంటాడ స్వరూప్, వలు నియోజకవర్గాల వైసిపి నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆదివాసుల గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

ఐటిడిఏ ఏపీఎం పైడి కూర్మారావు

విశాలాంధ్ర-మందస: జన జాతీయ గౌరవ వర్ష కార్యక్రమం ద్వారా ఆదివాసీ గ్రామాల అభివృద్దే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధ్యేయం అని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను సక్రమముగా అవగాహన చేసుకొని దీర్ఘకాలిక ప్రయోజనాలు దృష్ట్యా సక్రమంగా వినియోగించుకోని పేదరికం లేని గిరిజన సమాజము కోసం గ్రామాలలో ఐకమత్యంతో అభివృద్ధి చేసుకోవాలని కోరేరు. సోమవారం బోగాబంధ పంచాయతీలో డబారు సింగ్ రెవిన్యూలో గల కుమ్మర కుటియా గ్రామంలో ఉప సర్పంచ్ రాజు అధ్యక్షతన డిప్యూటీ ఎం.పి.డి.వో. వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన జన జాతీయ గౌరవ వర్ష్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దర్తీ ఆబ జన్ భగీదరి అభియాన్ ద్వారా గిరిజన గ్రామాలలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకే సర్వే జరిపించినట్లు వివరించారు. ఆదివాసీ గ్రామాలకు మౌళిక వసతులు ఆయన విద్యుత్, ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కోసం ప్రభుత్వం రోడ్లు, పాఠశాల విద్యార్థులు చక్కగా చదువుకోవడానికి మెరుగైన వసతులు ,సేవలు అందిస్తున్నట్లు వివరించారు. గిరిజన గ్రామాలలో ప్రతీ కుటుంబం కూడా ఆరోగ్యం తోపాటు ఆనందంగా జీవించడానికి రక్షిత మంచినీరు,విద్య, వైద్యం, న్యూట్రిషన్ ఫుడ్, శానిటేషన్ తదితర అన్ని రకాల అవసరాలపై అందరికీ అవగాహన ఉండాలని వివరించారు. ఉపాధి, ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు మెరుగుపరుచుకోవడానికి స్వయం శక్తి సంఘాలలో పంచ సూత్రాలు పాటిస్తున్న సభ్యులందరికీ అవసరమైన పరపతి సౌకర్యాన్ని ఉన్నతి,శ్రీనిధి, తదితర బ్యాంకుల ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిన్నారావు, వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోత్స్న, వెలుగు, ఉపాధి హామీ, ఐ.సి.డి.ఎస్., ఆశ,ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు

విశాలాంధ్ర-పలాస: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో అభివృద్ధి పనుల పురోగతిపై పూర్తి స్థాయిలో సమీక్షించారు. అలాగే పెండింగ్ బిల్లుల పరిస్థితిపై ఆరా తీసి బిల్లుల చెల్లింపులో ఎటువంటి అలసత్వం వహించకుండా ఉండాలని సూచించారు.ఇప్పటికే పూర్తయిన అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమంలకు సంబంధించి బిల్లులను నిధి పోర్టల్ లో ఆన్ లైన్ చేయాలని ఆదేశించారు. అలాగే ఇంజనీర్లకు టార్గెట్లను నిర్ణయిస్తూ విధులను కేటాయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం సందర్భంగా పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష పురపాలక సంఘం తరఫున మొదటి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీలో ఈ ఏడాది కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, అదే విధంగా దశాబ్దాల కాలంగా జంట పట్టణాలకు ఉండే మంచినీటి సమస్యను ఉద్దానం ప్రాజెక్ట్ నుండి సింధుర జలసిరి కార్యక్రమం ద్వారా నీటిని తీసుకువచ్చి ప్రజలు దాహార్తిని శాశ్వత ప్రాతిపదికన తీర్చడం జరిగిందన్నారు.సమీప భవిష్యత్తులో ఈ పురపాలక సంఘం సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నానని కమిషనర్ రామారావు చెప్పారు. ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్ సిబ్బంది చురుకైన పాత్రను వహించి జంట పట్టణాలకు ప్రజలందరికి అభివృద్ధి ఫలాలను అందించడానికి కృషి చేయమని ఉద్బోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజనీరింగ్ డి ఈ ఈ, అసిస్టెంట్ ఇంజనీర్ లు, ఇంజనీరింగ్ కార్యదర్శులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు దారునికి భూమి అప్పగించడానికి చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -శ్రీకాకుళం టౌన్: కోటబొమ్మాళి మండలం జియన్నపేట లో కొనుగోలు చేసిన భూమి ని, కొందరు నా పేరున రాకుండా అడ్డుకుంటున్నారని కొనుగోలు దారుడు వాపోయారు. ఈ మేరకు సోమవారం ప్రజా సమస్యల పిర్యాదు, పరిష్కార వేదిక లో డి ఆర్ ఓ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి(డి హెచ్ పి ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి యుద్ధ గోపి మాట్లాడుతూ తమ గ్రామం లో దళితుడు భూమి కొనడాన్ని జీర్ణించుకోలేక, కొనుగోలు దారుడికి భూమి చెందకుడా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న వారిమీద చర్యలు తీసుకొని, దళితుని భూమి వెంటనే సబ్ డివిజన్ చేసి అప్పగించాలని డిమాండ్ చేశారు. డి హెచ్ పి ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బోకర మోహన రావు 2019లో 31.5 సెంట్లు జిరాయితీ భూమిని కొనుగోలు చేయటం జరిగిందని, ఇంతవరకు సబ్ డివిజన్ కాకుండా అడ్డుకుంటున్న రెవెన్యూ గ్రామ సర్వేయర్ పై చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక తహశీల్దార్ కు తప్పుడు సమాచారం ఇస్తూ కాలయాపన చేస్తూ స్థానిక రెవెన్యూ సిబ్బంది పై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. కొనుగోలు చేసిన నాటి నుంచి నేటి వరకు కొనుగోలు చేసిన దళిత రైతు ల్యాండ్ మీదకి వెళ్తుంటే చంపుతాము, కొడతామని బెదిరిస్తూ భయభ్రాంతులను చేసి కులాహంకారంతో దళితున్ని బెదిరిస్తున్నారనివాపోయారు. పోలీస్ వారు సహకరించినప్పటికీ కూడా రెవెన్యూ వాళ్లు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. తక్షణమే సమస్యని పరిష్కరించని యెడల టెక్కలి తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపడతామన్నారు.

సాగు భూములను బిడు భూములుగా మార్చింది మిరే

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండలంలోని చిగురవలసలో చింతాడ రవికుమార్ టీడీపీ నాయుకులపై చేసిన విమర్శలకు స్థానిక నేత టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు బసవ ఉమామేహేశ్వర రావు మోరో సారి విరుచుకు పడ్డారు. గత ప్రభుత్వంలో కక్ష కట్టి ఒక టీడీపీ కార్యకర్తను హింసించాలని సర్వే నెం. 29-2 లో సుమారు 27.9 ఎకరాల సాగుభూమిని బిడు భూమిగా తప్పుడు పత్రాలు సృష్టించింది మీరూ...! ఒక వ్యక్తి మీద పగబట్టి 42 మంది రైతులను అన్యాయం చేసిన నాయకత్వం మీ వైసీపీ నాయకత్వం. మీరూ చేసిన నేరాలు, తప్పులు జనాలు మరిచిపోవాలని టీడీపీ నాయుకులపై తప్పుడు కూతలు కూస్తే ప్రజలు సహించరు. ప్రభుత్వం చట్టబద్ధంగా సీసీ రోడ్డు నిర్మాణం కోసం ఆక్రమణలో వున్న షెడ్ లను కూల్చింది, ఇందులో టీడీపీ నాయుకుల ప్రమేయం ఏముంది. చట్టం తనపని తను చేసుకుపోతుంది. కూటమి ప్రభుత్వంలో ఎప్పుడు నాయకులు చట్టాలను చేతులోకి తీసుకోరు, ప్రజలకు ఈ విషయం తెలుసు మీరు తెలుసుకుంటే మీకే మంచిది. మొరో సారి మా నాయుకులు పై తప్పుడు కూతలు కూస్తే ప్రజలు మిమ్మల్ని క్షమించరు అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లి రాము, కోర్ను నారాయణ రావు, తోట రాంబాబు, ఉంగటి రాజు బాబు పాల్గున్నారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థులు వితరణ

విశాలాంధ్ర-కవిటీ: మండలంలో గల బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలకు రూ. 15 వేలు విలువ చేసే టెంటును మరియు బల్లెడ. దిలీప్ కుమార్ సొంతగా రూ.12 వేలు విలువ చేసే పోడియంను సోమవారం పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ దాతలు సహకారంతోనే విద్యాభివృద్ధి జరుగుతుందని, దానికి సహకరిస్తున్న పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్, సభ్యులు పాల్గొని పూర్వ విద్యార్థులను అభినందించారు.

సిటీఆర్‌ను కలసిన ఏ.బి.ఎన్

గతాన్ని నెమరువేసుకున్న కామ్రేడ్‌లు

విశాలాంధ్ర-కొత్తూరు : ఈ. ఫోటోలోఉన్న ఇద్దరు మావోయిస్టు పోరాట యోధులు ఒకరు సి.టీ.ఆర్ అంటే చౌదరి తేజేశ్వర్‌రావు రెండో వ్యక్తి యెబిఎన్ అంటే అగతముడి బైరాగినాయుడు.అటు ఇటుగా తొంబై ఏళ్లు వయసున్న వీరు రెండు రోజులు క్రితం శ్రీకాకుళంలో సి.టీ.ఆర్ ఆర్ నివాసంలో పై ఇద్దరు కామ్రేడ్‌లు కలిసారు. గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఇద్దరు 1967.68 నుండి దశాబ్ద కాలంలో మావోయిస్టు ఉద్యమంలో పోరుబాట పట్టి పిడితప్రజల పక్షాన నిలిచారు ప్రభుత్వం చర్యలతో కామ్రేడ్‌లు సిటీఆర్., ఏ.బి.ఎన్‌లు అరెస్టు అయి ఐదేళ్ళ పాటు విశాఖ సెంట్రల్ జైలులో కాలం గడిపారు జీవితాంతం పేదప్రజల పక్షాన అనేక పోరాటాలు చేసిన కరుడు కట్టిన నిజమైన కమ్యూనిస్టు వాది కామ్రేడ్ సి.టీ.ఆర్ అని ఆయన సహచర మిత్రుడు ఏ.బి ఎన్ ఇక్కడ మీడియాతో అన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జగన్నాయకులు జయంతి

విశాలాంధ్ర-కవిటి: పలాస మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు జుత్తు జగన్నాయకులు 66వ జయంతిని కవిటిలోని అగ్నికులక్షత్రియ భవనంలో కుల పెద్దలు పొల్లాయి. లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పులకల. శ్రీరాములు మరియు 20 గ్రామాలకు చెందిన అగ్నికుల క్షత్రియ కుల పెద్దలు, యువకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఎంపీపీ డాక్టర్ దాసు పరామర్శ

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట పట్టణంలో ప్రముఖ వ్యాపారి పోలాకి అప్పారావు ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీలో గట్టి పట్టున్న వైశ్య సామాజిక వర్గ నాయకుడు. అనేక ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన ఆయన తర్వాత నెలకొన్న రాజకీయ పరిణామాలతో రాజకీయాలకు కాస్త దూరమయ్యారు. వ్యాపారిగా మంచి పేరు, అభిమానం సంపాదించుకున్న అప్పారావు ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందారు. ఆ కుటుంబాన్ని సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు సోమవారం కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అప్పారావుతో ఉన్న అనుబంధాన్ని డాక్టర్ దాసు గుర్తు చేసుకున్నారు.

ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-పలాస : పలాస డాక్టర్ కణితీస్ ప్రభుత్వ ఐటిఐలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి రెండో విడత దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పైల జవహర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 15వ తేదీలోగా ఆన్ లైన్‌లో (iti. ap. gov. in) దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 17వ తేదీన సర్టిఫికెట్లు పరిశీలన చేసుకోవాలని తెలిపారు. అనంతరం 22వ తేదీన జరిగే కౌన్సెలింగ్కు అన్ని ఒరిజినల్‌పత్రాలతో హాజరు అవ్వాలని కోరారు. మరిన్ని వివరాలకు ఐటిఐ పనివేళల్లో కార్యాలయానికి వచ్చి సంప్రదించాలని కోరారు.